https://vijayamdaily.com

# విజయం

పేజీలు : 08

అక్షర సమరానికి నాంది..

ఖమ్మం
భద్రాద్రి
కొత్తగూడెం

బుధవారం / మే 03 / 2023

https://vijayamdaily.com





# రైతుల పక్షపాతి కేసీఆర్

## కార్మికుల కష్టాలెరిగిన మహానీయుడు కేసీఆర్

- పారిశుద్ధ్య కార్మికులకు వరాల జల్లు
- సఫాయి కార్మికుల త్యాగాలకు గుర్తింపు
- సీఎం కేసీఆర్ కు బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నాయకులు నామ నాగేశ్వరరావు ధన్యవాదాలు

**ఖమ్మం, మే 02(విజయం న్యూస్):**

మేడే కానుకగా రాష్ట్రంలో పారిశుద్ధ్య కార్మికులకు వేతనాలు పెంచి, ముఖ్యమంత్రి కేసీఆర్ కార్మిక పక్షపాతిగా మారారని బీఆర్ ఎస్ లోక్ సభా పక్ష నాయకులు, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు మంగళవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 1,06,474 మంది పారిశుద్ధ్య కార్మికులకు రూ.1000 వంతున పెంచడం పట్ల ఎంపీ నామ హర్షం వ్యక్తం చేసి, సీఎం కేసీఆర్ ప్రత్యేకించి ధన్యవాదాలు తెలిపారు. పెంచిన జీతాలు తక్షణమే అమల్లోకి వచ్చేలా ఆదేశాలు ఇవ్వడం కేసీఆర్ కు కార్మికుల పట్ల ఉన్న చిత్తశుద్ధికి, దార్శనికతకు నిదర్శనమన్నారు. కార్మికుల కష్టాలు ఎరిగిన మహనీయుడు కేసీఆర్ అని నామ పేర్కొన్నారు. జిహెచ్ఎంసి, మెట్రో వాటర్ వర్క్స్ తో పాటు, రాష్ట్రంలోని మున్సిపల్ కార్పొరేషన్లు, మున్సిపాలిటీలు, గ్రామ పంచాయతీలల్లో పనిచేస్తూ ప్రస్తుతం జీతం అందుకుంటున్న పారిశుద్ధ్య కార్మికులందరికీ

➤ వివరాలు 02లో..



# అన్ని రంగాల్లో తెలంగాణ అభివృద్ధి

- మూడోసారి ముఖ్యమంత్రిగా కేసీఆర్
- ఆలయ అభివృద్ధికి అన్ని విధాల కృషి-ఎమ్మెల్యే

**ఏన్కూరు, మే 2(విజయం న్యూస్)**

తెలంగాణ రాష్ట్రం సీఎం కేసీఆర్ నేతృత్వంలో అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందని వైరా ఎమ్మెల్యే రాములు నాయక్ అన్నారు. మండల పరిధిలోని గార్ల ఒడ్డు శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయం నూతన కమిటీ పాలకవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవం మంగళవారం ఘనంగా జరిగింది. చైర్మన్ గా భూక్య చందులాల్ నాయక్ సభ్యునిగా రాచబంటి వీరభద్రం, పదిమేల మురళీకృష్ణ, బత్తిని కొండలరావు, ద్యాల శ్రీను, రామిశెట్టి శ్రీనివాసరావు,భూక్య శాంతి ప్రమాణ స్వీకారం చేశారు. తొలుత స్థానిక మండల పరిషత్ కార్యాలయం దగ్గర నుంచి గార్ల ఒడ్డు దేవాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. దేవాలయంలో ఆలయ మేనేజర్ శేషయ్య, ప్రధాన అర్చకులు బీటుకూరి నాగరాజు చార్యులు, వేణుగోపాలచార్యులు కిరణ్ కుమార్ చార్యులు రామకృష్ణ చార్యులు పవన్ చార్యులు నారాయణ చార్యులు కిషోర్ ఎమ్మెల్యే రాములు నాయక్ పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. పూజలు చేశారు.

➤ వివరాలు 02లో..



# ఈ నెల 28న ఖమ్మం లకారంలో ఎన్టీఆర్ విగ్రహ ఆవిష్కరణ

## జూనియర్ ఎన్టీఆర్‌ను కలిసి ప్రారంభ ఏర్పాట్లు పై చర్చించిన మంత్రి పువ్వాడ అజయ్ కుమార్

**(ఖమ్మం ప్రతినిధి-విజయం న్యూస్)**

ఖమ్మం లకారం ట్యాంక్ బండ్‌పై విశ్వ విఖ్యాత నట సార్వభౌమ తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు 54 అడుగుల భారీ విగ్రహ ఆవిష్కరణకు సన్నాహాలు వేగంగా సాగుతున్నాయి. ఎన్.టీ. రామారావు శత జయంతి సందర్భంగా మంత్రి పువ్వాడ అజయ్ కుమార్‌తో కలిసి మే 28న

మిగతా 2లో..

# కార్మికుల సంక్షేమానికి శ్రీ నాథుడు

- బాధ్యతలు చేపట్టిన నుండి మారిన ఏరియాస్థితిగతులు
- అదనపు ఓసి విస్తీర్ణం కోసం పడరాని పాట్లు
- నల్ల సూర్య సంక్షేమానికి రక్షణకు నిరంతర శ్రమ
- టీబీజీ కే ఎస్ ను బలోపేతం చేయడంలో రంగనాథ్ సఫలీకృతం





# కార్మికుల సంక్షేమానికి శ్రీ నాథుడు

(తమ్మిశెట్టి, ఇల్లెందు-విజయం న్యూస్)

**ఇల్లందు ఏరియాకు వన్నెతెచ్చిన నాయకుడు రంగనాథ్ .ఆయన పట్ల కార్మికుల విశ్వాసంతో ఉన్నారు. అదేవిధంగా ఆయన కార్మికుల రక్షణ సంక్షేమ కోసం తీవ్రంగా కృషి చేస్తున్నారు. ఇల్లందు ఏరియా మిగతా ఏరియాల కంటే వెనకబడి ఉంది. ఈ నేపథ్యంలో ఆయన అదనపు ఓసి విస్తీర్ణం కోసం తీవ్రంగా కృషి చేశారు. అంతేకాకుండా కార్మికుల బదిలీ లేకుండా వారి సంక్షేమానికి కృషి చేస్తున్నాడు. ఇన్ని రోజులు రంగనాథ్ లాంటి నాయకుడు మన మధ్య లేకపోవడం బాధాకరమని నల్ల సూర్యులు భావిస్తున్నారు. తెలుగుదేశం పార్టీలో కీలకపాత్ర పోషించి టిఎన్టియుసిలో రాష్ట్ర స్థాయి పదవి అనుభవించారు. ఆ తర్వాత టిఆర్ఎస్‌లో కీలక పాత్ర పోషించి యూనియన్ ఉపాధ్యక్షుడిగా కొనసాగుతున్నారు. ఆయన నేపథ్యంపై ప్రత్యేక కథనం.**



ఇల్లెందు డివిజన్ తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం ఉపాధ్యక్షుడిగా ఎన్నికైన ఎస్ రంగనాథ్ ఆనతి కాలంలో ఎన్నో కార్మిక సమస్యలను పరిష్కరించి కార్మికులతో పాటు వారి కుటుంబ సభ్యుల వద్ద మంచి గుర్తింపు పొందారు. విద్యావంతుడైన రంగనాథ్ తన వద్దకు వచ్చిన కార్మిక సమస్యలను అధికారులతో చర్చించి సత్వరమే పరిష్కరించి కార్మికుల అభిమానాన్ని పొందుతున్నారు. ఇటు కార్మికవర్గం అటు యాజమాన్యం వద్ద రంగనాథకు తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపును సంపాదించుకున్నారు. కార్మిక సమస్యలను పరిష్కరించడమే కాకుండా సింగరేణి సంస్థ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తున్నారు. కార్మిక దినోత్సవం మే డే సందర్భగా తెలంగాణ ప్రభుత్వం అందించే ప్రతిష్టాత్మక మైన శ్రమ శక్తి అవార్డ్ కు ఇల్లందు తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం వైస్ ప్రసిడెంట్ ఎస్.రంగనాథ్ ఎంపిక అయ్యారు. మే ఒకటిన రవీంద్రభారతి లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించే మే డే ఉత్సవాలలో గౌరవ రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వర్యులు సిహెచ్.మల్లారెడ్డి చేతుల మీదుగా రంగనాథ్ అందుకోనున్నారు. రంగానాధ్ వివిధ హెూదాలలో 35 సం.రాలుగా కార్మికరంగంలో సేవలను అందిస్తున్నారు. సింగరేణి కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో వారికి సౌకర్యాలు కల్పించడంలో ముఖ్యపాత్ర పోషించారు. ఇల్లందులో టీబీజీకేఎస్ వైస్ ప్రసిడెంట్ గా బాధ్యతలు తీసుకున్న తరువాత వారు ఇల్లందు కార్మికుల హక్కుల కోసం సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషిచేస్తున్నారు. కేంద్ర ప్రభుత్వ ప్రైవేటీకరణ, వేలంపాటలకు వ్యతిరేకంగా కార్మికులను కదిలించి నిరసనలు, ఆందోళనలు, సమ్మెను చేయించడంలో అంగనాథ్ ముఖ్య భూమిక వహించారు. కోయగూడెం ఓసి కార్మికులకు మూడో షిఫ్టు బస్సు సౌకర్యం కల్పించారు. ఇలందు డిపెండెంట్స్ ను డిప్యూటేషన్ మీద ఇక్కడే పనిచేసే విధంగా చోరువ తీసుకున్నారు.. వర్క్ షాప్ మరియు ఎస్ అండ్ పి సి కార్మికుల సౌకర్యార్థం వారికి మినరల్ వాటర్ ప్లాంట్‌ల ఏర్పాటు చేయించారు.

## రంగనాథ్ హయాంలో కార్మికులకు కల్పించిన సౌకర్యాలు ఇవి:

- కౌన్సిలింగ్ ద్వారా కార్మికులకు క్వార్టర్స్ ఇప్పించడం. ఎస్ ఎన్ పి సి చెక్ పోస్ట్స్ లో ఏసి సౌకర్యం. ఆఫీస్ స్టాఫ్, గార్డ్స్ కు ఫర్నీచర్ సౌకర్యం. జెకె కార్మిక వాడలలో నీటి ఎద్దడిని తగ్గించ టానికి మిషన్ భగీరథ అనుసందానం. 24 గ్రౌండ్, జీకే గ్రౌండ్స్ లో ఓపెన్ జిమ్ సౌకర్యం. స్విమ్మింగ్ పూల్, జిమ్ పునః ప్రారంభం .కోవిడ్ సమయం లో కార్మికులకు సౌకర్యాలు కల్పించడం. కార్మికులకు,అందాల్సిన వార్మ్ కొట్స్, రెయిన్ కోట్లు సకాలంలో అందించటం. టైం బౌండ్ ప్రమోషన్లు కార్మికులకు మంజూరు. జూనియర్ అసిస్టెంట్ అభ్యర్థులకు స్టడీ మెటీరియల్. పోలీస్ ట్రైనీ అభ్యర్థులకు షు పంపిణీ, ఔట్ సోర్సింగ్ కార్మికుల నుండి 18 రూపాయల అక్రమ వసూళ్లకు చెక్.. మహిళా దినోత్సవాలు నిర్వహించి మహిళా కార్మికులకు బహుమతులు అందజేత. అనేక హక్కులసదంకోసం సమస్యల పరిష్కారం కోసం రంగనాథ్ చూపిన చో రువ కారణంగా వారికి ఈ అవకాశం దక్కింది. రంగనాథ్‌కి ఈ అవార్డ్ రావడం పట్ల ఇల్లందు కార్మికులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.ఈ సందర్భంగా రంగనాథ్ శాసన సభ్యురాలు హరిప్రియ హరీసింగ్ నాయక్‌కి, గౌరవ అధయక్షురాలు కల్వకుంట్ల కవిత తోపాటు టీబీజీకేస్ అధ్యక్షులు.వెంకట్రావు కి, ప్రధాన కార్యదర్శి మిరియాల రాజిరెడ్డి కి, వర్కింగ్ ప్రెసిడెంట్ కెంగర్ల మల్లయ్యకి ధన్యవాదాలు తెలిపారు.

# తడిచిన ధాన్యాన్ని గిట్టుబాటు ధరతో కొనుగోలు చేయాలి

**రైతులను ఆదుకోకపోతే కాంగ్రెస్ తరుపున నిరసన తప్పదు**
**ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన మాజీమంత్రి సంభాని**

**(సత్తుపల్లి-విజయం న్యూస్)**

రైతులు కష్టపడి పండించిన పంటలు చేతికొచ్చి, మంచి గిట్టుబాటు ధరతో అమ్ముకొని కుటుంబంతో కలిసి ఆనందంగా గడపాలని కోరుకొనే సమయానికి వర్షాలు వలన చేతికొచ్చిన పంట నష్టపోతూ రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యమంత్రి కేసిఆర్ రైతులపై కపట ప్రేమ చూపుతూ మొసలి కన్నీరు కారుస్తున్నారని, ఇప్పటికే పంటకోసం తీసుకొన్న వ్యవసాయ రుణాలు పూర్తిస్థాయిలో రుణమాఫీ చేయకుండా రైతులను మోసంచేసి నట్టేట ముంచిన ఈ ప్రభుత్వం ఇప్పుడు రైతులు కష్టపడి ఆరుకాలం పండించిన పంటను సకాలంలో కొనకుండా గత 15 రోజులనుండి కాలయాపన చేయడం వలన అకాలవర్షాలకు వరిధాన్యం తడిసిందని ఇదే అదునుగా భావించి దళారులు



రైతులను దోచుకుంటున్నారని మాజీమంత్రి, టీపీసీసీ సీనియర్ ఉపాధ్యక్షులు సంభాని చంద్రశేఖర్ ఆవేదన వ్యక్తంచేశారు. ప్రభుత్వం నుండి ఎటువంటి సహాయ, సహకారాలు లేకపోవడం వలన రైతులు తడిచిన పంటల విషయంలో ఏమి చేయాలో అర్థంకాక లబోదిబోమంటూ దిక్కుతోచని స్థితిలో ఉన్నారని, ఇదే అదునుగా దళారులు అందినకాడికి దండుకుని రైతుల నడ్డి విరుస్తున్నారు. గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాల వలన రైతులు అష్ట కష్టాలు పడుతుంటే ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు ఉండటం దుర్మార్గం అని తెలిపారు. రైతు పక్షపాతి అని గొప్పలు చెప్పుకుంటున్న ఈ ప్రభుత్వం గిట్టుబాటు ధర కల్పించి చివరిగింజ వరకు కొనుగోలు చేపట్టి, వర్షాలతో తడిచిన ధాన్యాన్ని కూడా గిట్టుబాటు ధరలకు తక్షణమే కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే ఇతర పంటలు మిరప,మొక్కజొన్న, మామిడి, ప్రత్తి రైతులకు కూడా అండగా ఉండాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే అన్ని పంటలకు మెరుగైన మద్దతు ధరతో ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని, వివిధ కారణాలతో పంట నష్టపోతే తక్షణమే నష్టపరిహారం అందేలా పంటల భీమా పథకం తెస్తామని చెబుతూ రైతు సమస్యల శాశ్వత పరిష్కారం కోసం చట్టబద్ధమైన అధికారాలతో రైతు కమిషన్ ఏర్పాటు చేసి రైతులను ఎల్లవేళలా ఆదుకుంటామని హామీ ఇచ్చారు.

# కార్మిక పక్షపాతి కేసీఆర్

మొదటి పేజీ తరువాయి..

పెరిగిన వేయి రూపాయల వేతనం అదనంగా జీతంతో పాటు కలిపి అందుతుందని నామ తెలిపారు. 'సఫాయన్న నీకు సలాం అన్న' అనే నినాదంతో పారిశుద్ధ్య కార్మికుల కృషిని, త్యాగాలను తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు నుండి గుర్తిస్తూ వారి సంక్షేమానికి, అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం నిబద్ధతతో పనిచేస్తున్నదని, ముఖ్యమంత్రి కేసీఅర్ వారి శ్రమను గుర్తించారని నామ నాగేశ్వరరావు అన్నారు. రాష్ట్రంలో కష్టించి పనిచేసే ప్రతీ ఒక్క కార్మికుని సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. త్వరలోనే రాష్ట్రంలోని ఆర్టీసీ కార్మికుల జీతాలు కూడా పెంచాలని ప్రభుత్వం నిర్ణయించిందని నామ నాగేశ్వరరావు తెలిపారు. తెలంగాణ పల్లెలు, పట్టణాలు గుణాత్మక అభివృద్ధిని సాధించడంలో పారిశుద్ధ్య కార్మికుల శ్రమ గొప్పదని, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో మన పల్లెలు, పట్టణాలకు అవార్డులు రావడం వెనుక వారి కృషి దాగి ఉన్నదన్నారు. పల్లెలు, పట్టణాల్లో నాటి, నేటి పరిస్థితులకు ఎంతో స్పష్టమైన తేడా ఉన్నదని, కార్మికుల కష్టసుఖాలను తెలుసుకుంటూ, రాష్ట్ర ప్రభుత్వం స్పందిస్తూ వారి జీతాలను ఎప్పటికప్పుడు పెంచుకుంటూ వారికి అండగా నిలబడిందని నామ నాగేశ్వరరావు అన్నారు.

# అన్ని రంగాల్లో తెలంగాణ అభివృద్ధి

మొదటి పేజీ తరువాయి..

అనంతరం ఏర్పాటైన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయన్నారు దేవాలయం అభివృద్ధికి అన్ని విధాలా కృషి చేస్తానన్నారు రానున్న ఎన్నికల్లో భారత రాష్ట్ర సమితి పార్టీని గెలిపించడం ద్వారా మూడోసారి ముఖ్యమంత్రిగా కేసీఆర్ ను చూడాలన్నారు ఐక్యంగా ముందుకు సాగాలన్నారు ప్రజల ఆశీర్వాదమే తనకు బలమన్నారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు బానోత్ సురేష్ నాయక్, సొసైటీ చైర్మన్ శెట్టిపల్లి వెంకటేశ్వరరావు, సర్పంచ్ భూక్య కాంతి,, బాలాజీ, రైతుబంధు మండల కన్వీనర్ మేడా ధర్మారావు, ఏఎంసీ మాజీ చైర్మన్ భూక్య లాలు నాయక్, ఉపసర్పంచ్ పఠాన్ మజీద్ ఖాన్, భామన, నాగయ్య, బాలాజీ, పలువురు ప్రజాప్రతినిధులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.



# సీఎల్పీ నేత భట్టి విక్రమార్కతో మహమ్మద్ జావిద్

**- మాసాయిపేట వద్ద పాదయాత్రలో పాల్గొని అడుగులు**
**- పెద్ద సంఖ్యలో పాల్గొన్న కాంగ్రెస్ శ్రేణులు, ప్రజలు**

**(ఖమ్మం-విజయంన్యూస్)**

అఖిలభారత కాంగ్రెస్ కమిటీ అగ్ర నాయకులు రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడోయాత్రకు మద్దతుగా సీఎల్పీ నేత భట్టి విక్రమార్క చేపట్టిన పీపుల్స్ మార్చ్ పాదయాత్రలో ఖమ్మం సిటీ కాంగ్రెస్ అధ్యక్షుడు, టీపీసీసీ సభ్యులు మహమ్మద్ జావిద్ పాల్గొన్నారు. భట్టి విక్రమార్క ఆదిలాబాద్ నుండి ఖమ్మం వరకు చేపట్టిన పాదయాత్ర మంగళవారం యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గంలోని మాసాయిపేట వద్ద కొనసాగింది. మాసాయిపేట నుండి యాదగిరిగుట్ట వరకు కొనసాగిన పాదయాత్రలో మహమ్మద్ జావిద్ పాల్గొని భట్టి మార్కతో కలిసి అడుగులు వేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ శ్రేణులు , ప్రజల నుండి అనూహ్య స్పందన కనిపించింది. భట్టి విక్రమార్క పాదయాత్రకు వస్తున్న స్పందనను బట్టి రాష్ట్రంలో వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని మహమ్మద్ జావిద్ పేర్కొన్నారు.

# యువజన క్రీడా శిబిరాలను సద్వినియోగం చేసుకోండి

## జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్

**ఖమ్మం, మే 2(విజయం న్యూస్):** జిల్లా యువజన, క్రీడా శాఖల ఆధ్వర్యంలో పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో ప్రభుత్వం ఏర్పాటు చేసిన వేసవి క్రీడా శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఇట్టి క్రీడా శిబిరాల్లో అథ్లెటిక్స్ తోపాటు ఇతర క్రీడల్లో ప్రత్యేక శిక్షణ ఇవ్వనున్నట్లు ఆయన అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగ అభివృద్ధితో పాటు క్రీడలకు సైతం పెద్దపీట వేస్తున్నదని ఆయన తెలిపారు. చదువుతో పాటు విద్యార్థులు క్రీడల్లో రాణించేలా కార్యాచరణ చేపట్టినట్లు ఆయన అన్నారు. క్రీడల్లో నైపుణ్యాభివృద్ది కి శిక్షణ శిబిరాలు ఎంతో దోహదం చేస్తాయని ఆయన తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో 13, పట్టణ ప్రాంతాల్లో 25 క్రీడా




శిబిరాల ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ అన్నారు. శిబిరాల్లో ఇస్తున్న శిక్షణ తో క్రీడల్లో రాణించాలని ఆయన తెలిపారు. శిక్షణ శిబిరాల్లో 14 సంవత్సరాల లోపు బాల బాలికలకు ప్రాధాన్యత నివ్వనున్నట్లు, యువత పాల్గొనవచ్చని, పాల్గొనగోరే వారు లింక్ ద్వారా పేరు నమోదు చేసుకోవాలని, ఆయా ప్రాంతాల కోచ్/బాధ్యులను సంప్రదించాలని కలెక్టర్ అన్నారు. ఖమ్మం పెవిలియన్ గ్రౌండ్లో ఆధునిక హంగులతో బాస్కెట్ బాల్ స్టేడియం అందుబాటులో ఉన్నట్లు కలెక్టర్ అన్నారు. సర్దార్ పటేల్ స్టేడియంలో అథ్లెటిక్స్, జిమ్నాస్టిక్స్, టెన్నిస్, స్కేటింగ్, వాలీబాల్, బ్యాడ్మింటన్, స్విమ్మింగ్, ఆర్చరీ, ఓపెన్ జిమ్, క్రికెట్ టర్ఫ్ వికెట్, కల్లూరు ఇండోర్ స్టేడియంలో అథ్లెటిక్స్, బాస్కెట్ బాల్, ఫుట్ బాల్, క్రికెట్ టర్ఫ్ వికెట్, వాలీబాల్, ఖోఖో, ఓపెన్ జిమ్, బ్యాడ్మింటన్, కబడ్డి, టేబుల్ టెన్నిస్, చెస్, వైరా ఇండోర్ స్టేడియంలో టేబుల్ టెన్నిస్, బ్యాడ్మింటన్ క్రీడల ఏర్పాట్లు ఉన్నట్లు కలెక్టర్ తెలిపారు. క్రీడలు మనిషి ఆరోగ్యంగా, మానసికంగా ఎదగడానికి దోహదపడుతాయని, క్రీడల వల్ల శారీరక దృఢత్వం కలుగుతుందని ఆయన అన్నారు. ప్రభుత్వం ఉచితంగా ఏర్పాటుచేస్తున్న క్రీడా శిబిరాలకు పెద్ద సంఖ్యలో విద్యార్థులు వచ్చి, విజయవంతం చేయాలని ఆ ప్రకటనలో కలెక్టర్ పేర్కొన్నారు.



# పంచాయితీ కార్యదర్శుల హామీలను నెరవేర్చాలి

**ఏన్కూరు మే 2 (విజయం న్యూస్)** పంచాయతీ కార్యదర్శులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి అన్ని అర్హతలు కల్పించాలని పొంగులేటి వర్గ వైరా నియోజకవర్గ నాయకురాలు విజయ భాయ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సమస్యల పరిష్కరించాలని కోరుతూ పంచాయతీ కార్యదర్శులు తలపెట్టిన దీక్షలు మంగళవారానికి ఐదవ రోజుకు చేరింది . ఈ మేరకు వారికి మద్దతు తెలుపుతూ ఆమె వారితో పాటు కూర్చొని దీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా విజయ భాయి మాట్లాడుతూ పంచాయతీ కార్యదర్శులను విధుల్లోకి తీసుకునే ముందు ప్రభుత్వం ఇచ్చిన హామీలను కల్పించాలని వారందరినీ రెగ్యులర్ చేయాలని కోరారు. లేనిచో కార్యదర్శులకు మద్దతుగా పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ముక్తి వెంకటేశ్వర్లు, వాసిరెడ్డి నాగేశ్వరరావు, స్వర్ణ ప్రహ్లాద రావు, నల్లమల శివకుమార్, గిదిగిరి సత్యనారాయణ, శోభన్ నాయక్, ఆది భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.



## సహకార బ్యాంకును సందర్శించిన డిసిసిబి చైర్మన్

**ఏన్కూరు మే 2 (విజయం న్యూస్)** ఏన్కూరులోని కేంద్ర సహకార బ్యాంకు బ్రాంచ్ ను మంగళవారం డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషణం సందర్శించారు. ఈ సందర్భంగా రికార్డులను పరిశీలించి, రుణాల రికవరీ వివరాలను బ్రాంచ్ మేనేజర్ ని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు ఖరీఫ్,రబీ పంట రుణాలను సకాలంలో ఇస్తూ రైతు సంక్షేమానికి విశేష కృషి చేస్తున్నట్లు చెప్పారు. రైతులు తీసుకున్న రుణాలు సకాలంలో చెల్లించి బ్యాంకు అభివృద్ధికి తోడ్పడాలని కోరారు. ముద్ర, విద్యా రుణాలు విరివిగా ఇస్తున్నట్లు చెప్పారు. బంగారు తాకట్టు రుణాలు కూడా తక్కువ వడ్డీకిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ మేనేజర్ ఉపేందర్ నాథ్ సిబ్బంది ఉన్నారు.

## సాత్వికకు ఎంపీపీ దొడ్డ ఆశీర్వాదం

**తల్లాడ మే 02 (విజయం న్యూస్)** తల్లాడ మండలం నరసింహారావుపేట గ్రామంలో పగడాల గోవిందరావు లీలావతి దంపతుల కుమార్తె సాత్వికకు పుష్పాలంకరణ వేడుక మంగళవారం వారి స్వగృహంలో వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు పాల్గొని చిన్నారి సాత్వికను అక్షింతలు వేసి దీవించారు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉన్నతమన స్థితిలో జీవించాలని ఈ సందర్భంగా ఆయన ఆకాంక్షించారు.



# దాసరి సేవ పురస్కార అవార్డు పొందిన గుమ్మా నరేష్

**తల్లాడ మే 02 (విజయం న్యూస్)** తల్లాడ మండలం అన్నారుగూడెం గ్రామానికి చెందిన గుమ్మా నరేష్, దాసరి పద్మ స్మారక యువజన సంస్కృతిక సమాఖ్య ను స్థాపించి విస్తృత స్థాయిలో సామాజిక సేవాకార్యక్రమాలు నిర్వహిస్తున్నందుకు గాను "దాసరి సేవా పురస్కారం - 2023"కు ఎంపిక అయ్యాడు, దర్శకరత్న స్వర్గీయ దాసరి నారాయణరావు పేరుతో హైదరాబాద్ లోని ప్రసాద్ ల్యాబ్స్ లో జరిగిన దాసరి ఫిలిం అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమంలో సినీ దిగ్గజాల సమక్షంలో గుమ్మా నరేష్ను "దాసరి సేవా పురస్కారం"తో ఘనంగా సత్కరించారు. ఈసందర్భంగా తన సేవలను గుర్తించి పురస్కారానికి ఎంపిక చేసి,సత్కరించిన అవార్డు కమిటీకి, సినీ ప్రముఖులకు గుమ్మా నరేష్



కృతజ్ఞతలు తెలియజేశారు. ఈకార్యక్రమంలో సినీ నటులు,దర్శక నిర్మాతలు, వి.వి.వినాయక్, సి.కళ్యాణ్, తమ్మారెడ్డి భరద్వాజ్, ముత్యాల సుబ్బయ్య, కృష్ణవంశీ, బ్రహ్మానందం, ఆలీ, శ్రీకాంత్, రేలంగి నరసింహారావు, యన్ శంకర్, రాజావన్నెం రెడ్డి, రాజేంద్రకుమార్, ధవళ సత్యం, డాక్టర్ యం రఘునాదబాబు, సంజీవి, వంశీ రామరాజు, తుమ్మలపల్లి రామసత్యనారాయణ, కొత్త వెంకటేశ్వరరావు, మడిపడిగె రాజు, అడపాల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# రైతుల బాధలను పట్టించుకోని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు



## తడిసిన ధాన్యాన్ని పరిశీలించిన కిసాన్ జిల్లా అధ్యక్షుడు శేఖర్ గౌడ్

**తల్లాడ మే 02 (విజయం న్యూస్)** తల్లాడ మండలం మల్లవరం గ్రామంలో గల ధాన్యం గుడం దగ్గర తల్లాడ మండలం కిసాన్ సెల్ అధ్యక్షులు ఎర్రి కృష్ణ రావు ఆధ్వర్యంలో కిసాన్ జిల్లా అధ్యక్షులు శేఖర్ గౌడ్ ధాన్యం గిడ్డంగి వద్ద అకాల వర్షాల వల్ల తడిచి వరి ధాన్యాన్ని పరిశీలించి రైతులను అడిగి వార్పుడుతున్న ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతుల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్నారు రైతుల బాధలు అధికారులు కూడా పట్టించుకోవడం లేదు అధికారులు తక్షణమే స్పందించి ధాన్యాన్ని కొనుగోలు చేయని యెడల కలెక్టరేట్ ముందు పెద్ద ఎత్తున ధర్నా చేయబడుతుందని శేఖర్ గౌడ్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తల్లాడ మండలం కాంగ్రెస్ అధ్యక్షులు కాపా సుధాకర్,తల్లాడ మండలం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కటికి కిరణ్ కుమార్, కల్లూరు మండల కిసాన్ సెల్ అధ్యక్షులు బ్రహ్మారెడ్డి, ఎస్సీ సెల్ అధ్యక్షులు తాళ్ల వెంకటేశ్వర్లు, బిసి సెల్ అధ్యక్షులు రాఘవ, కటికి నరసింహారావు,దుగ్గిదేవర కృష్ణయ్య,అయినాల మధుసూదన్ రావు, పసుపులేటి అచ్చయ్య మరికొందరు రైతులు పాల్గొన్నారు.



# రిపోర్టర్‌ను పరామర్శించిన యువనేత బీపీ నాయక్

**తల్లాడ మే 02 (విజయం న్యూస్)** ఆపదలో ఉన్నవారికి అండగా ఉంటూ సామాజిక కార్యక్రమాలు చేస్తున్న వైరా అసెంబ్లీ బిజెపి నేత బీపీ నాయక్ మరలా తన పెద్ద మనసును చాటుకున్నారు. నియోజకవర్గ పరిధిలో వైరా రూరల్ మండలం ముసలిమడుగు గ్రామానికి చెందిన రిపోర్టర్ విసనపల్లి కృష్ణ కొంత అస్వస్థకు గురై శస్త్ర చికిత్స చేయించుకున్న సంగతి తెలుసుకున్న బీపీ నాయక్ కృష్ణను వారి కుటుంబాన్ని పరామర్శించి, ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు.అనంతరం తన ఆర్థిక సహాయాన్ని అందజేశారు. వారి కుటుంబ సభ్యులతో మాట్లాడుతూ ఎల్లప్పుడు మీకు అండగా ఉంటామని భరోసానిచ్చారు. ఆయన వెంట బీజేపీ వైరా టౌన్ అధ్యక్షులు ఏలే భద్రయ్య, ప్రధాన కార్యదర్శులు పాపగంటి నరేష్, మనుగోలు వెంకట కృష్ణ, ఎస్సీ మోర్చా అధ్యక్షులు కంకణాల రాంబాబు మరియు ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి కొమ్ము విజయ్, బీజేవైఎం ఉపాధ్యక్షులు కూరగాయల దిలీప్ ఆర్య, మిరియాల మురళి, ధనుష్ , గోపి తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఇసుక స్థావరాలపై దాడులు..

**ములుగు/నూగూరు వెంకటాపురం/మే2(విజయం న్యూస్):** ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టే విధంగా అక్రమంగా ఇసుక తోలకాలు నిర్వహిస్తున్న స్థావరాలపై రెవెన్యూ అధికారులు మంగళవారం దాడులు నిర్వహించారు. వెంకటాపురం మండలంలోని మరికల, బెస్తగూడెం, మంగపేట మార్గం లోని ఇసుక స్థావరాలపై ఆకస్మికంగా దాడులు చేశారు. అక్రమంగా ఎవరైనా ఇసుక తోలకాలు జరిపితే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తహసిల్దార్ అంటి నాగరాజు ప్రకటనలో తెలిపారు. గిర్దవార్ మల్లయ్య, వీఆర్ఏలు బలరాం, రాజేష్, సిబ్బంది, తదితరులు ఉన్నారు.



## భట్టి పాదయాత్రకు సంఘీభావం తెలిపేందుకు తరలి వెళ్లిన కాంగ్రెస్ శ్రేణులు

### కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రూ 5 లక్షలతో ఇళ్లు నిర్మిస్తాం పాలేరు టిపిసిసి సభ్యులు రాయల నాగేశ్వరరావు

**నేలకొండపల్లి, మే 2(విజయం న్యూస్)**

సిఎల్పీ నేత భట్టి విక్రమార్క చేపట్టిన పీపుల్స్ మార్చ్ పాదయాత్ర భువనగిరి యాదాద్రి జిల్లా చేరుకోగా మంగళవారం కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్ ఆదేశాల మేరకు పాలేరు టిపిసిసి సభ్యులు రాయల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో నేలకొండపల్లి మండలంలోని కాంగ్రెస్ శ్రేణులు మద్దతు తెలిపేందుకు భారీగా తరలి వెళ్లారు. ఈ సందర్భంగా రాయల నాగేశ్వరరావు మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రూ లక్షలతో ఇళ్లు నిర్మిస్తామన్నారు. తెలంగాణ వస్తే మరిన్ని మంచి పథకాలు వస్తాయని ఆశించిన ప్రజలకు నిరాశే మిగిలిందన్నారు. సిఎం కెసిఆర్ పాలనలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆరోపించారు. ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకునేందుకే భట్టి విక్రమార్క పాదయాత్ర చేపట్టారన్నారు. సంఘీభావం తెలిపేందుకు వెళ్లిన వారిలో పాలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ కన్వీనర్ బచ్చలకూరి నాగరాజు, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి జెర్రిపోతుల అంజిని, శంకరగిరి తండా మాజీ సర్పంచ్ బాబు, చిట్ల సైదారెడ్డి, యూత్ కాంగ్రెస్ నాయకులు యడవల్లి నాగరాజు, పెద్దపాక ముత్తయ్య, గట్టిగుండ్ల విజయ్ గట్టిగుండ్ల వెంకటేశ్వర్లు, నరేందర్, వేణు, మారయ్య, జగ్గు, భాషా, ప్రసాద్, ఉప్పయ్య, సిమ్లా, నునావత్ బాబు, శ్రీను, ఉపేందర్, బచ్చలకూరి వినోద్, మార్తి శ్రీకాంత్, బచ్చలకూరి నరేష్, వీరబాబు తదితరులు వెళ్లారు.



## నష్టపోయిన రైతులను ప్రభుత్వమే అదుకోవాలి

### తల్లాడలో తడిసిన పంటలను పరిశీలించిన కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మొక్క శేఖర్ గౌడ్

**(తల్లాడ-విజయం న్యూస్)**

అకాల వర్షాల వల్ల పంటలు నష్టపోయిన రైతాంగాన్ని ప్రభుత్వమే ఆదుకోవాలని జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు మొక్క శేఖర్ గౌడ్ అన్నారు మంగళవారం నాడు మల్లారం లోని కొనుగోలు కేంద్రం ను పరిశీలించినారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు లేటుగా ప్రారంభించడం వలన ఈ రోజున రైతులు అకాల వర్షాల వల్ల పంటలు నష్టపోయి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ముఖ్యంగా కౌలు రైతుల బాధలు వర్ణనాతీతంగా ఉన్నాయన్నారు తడిసిన ప్రతి గింజను ప్రభుత్వమే కొనుగోలు చేయాలని కొనుగోలు చేయని పక్షంలో కిసాన్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాడుతామని ముఖ్యంగా గతంలో కూడా పాములు తేళ్లు పిడుగుపాటు వల్ల అనేకమంది రైతులు కొనుగోలు కేంద్రాల వద్ద ఉండటం వల్ల మరణించారు వారి కూడా ఎలాంటి సాయం అందించలేదు ఇప్పుడు కూడా ఏ రైతుకు ప్రాణహాని జరిగిన గాని ప్రభుత్వమే బాధ్యత వహించాలని మేము డిమాండ్ చేస్తున్నాము ఇంకా ఈ కార్యక్రమం లో మండల కాంగ్రెస్ అధ్యక్షులు కాపా సుధాకర్ జిల్లా కిసాన్ కాంగ్రెస్ కార్యదర్శి చన్నీల్ల వేంకటేశ్ .మండల కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు వెర్రి క్రిష్ణారావు.కల్లూరు మండల కిసాన్ అధ్యక్షులు శిలం బ్రహ్మ రెడ్డి .కె కిరణ్ కుమార్ .టి వేంకటేశ్వర్లు .రాఘవ .కె నరసింహారావు .పి అచ్చయ్య .మదు.కె నరసింహారావు తదితరులు పాల్గొన్నారు

# పంచాయతీ కార్యదర్శులకు అండగా ఉంటాం

## పంచాయతీ కార్యదర్శుల సమ్మెకు సంఘీభావం తెలిపిన కూసుమంచి మండల కాంగ్రెస్

**కూసుమంచి, మే 2(విజయం న్యూస్)**



పంచాయతీ కార్యదర్శులను రెగ్యులర్ చేయాలని, అందర్ని జీపీఎస్ లు గా ప్రకటించాలని, విధులలో మరణించిన పంచాయతీ కార్యదర్శుల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ పంచాయతీ కార్యదర్శుల సంఘం పిలుపు మేరకు కూసుమంచి మండల కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన సమ్మెకు కూసుమంచి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మంగళవారం సంఘీభావం తెలిపారు. దీక్షా శిబిరంలో కూర్చోన్నవారికి పూలమాలలు వేసి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎండి. హాఫీజుద్దిన్ మాట్లాడుతూ పంచాయతీ కార్యదర్శులకు ప్రభుత్వం ఇచ్చిన హామీని మాత్రమే అడుగుతున్నారని,మూడు సంవత్సరాలకే రెగ్యులర్ చేయాల్సింది, ఒక సంవత్సరం పెంచిన వాళ్ళకు రెగ్యులర్ చేయలేకపోయారని ఆవేదన వ్యక్తంచేశారు. పంచాయతీ కార్యదర్శులతో వెట్టిచాకిరి చేయించుకోవడమే తప్ప వాళ్ళకు ఇవ్వాల్సిన సౌకర్యాలను అమలు చేయలేకపోయారని ఆరోపించారు. ప్రభుత్వం స్పందించి తక్షణమే పంచాయతీ కార్యదర్శుల న్యాయమైన కోరికలను తీర్చాలని డిమాండ్ చేశారు. లేదంటే పంచాయతీ కార్యదర్శులతో కలిసి ప్రభుత్వం మెడలు వంచే వరకు పోరాటం చేస్తామని, వారి పోరాటానికి అండగా ఉంటామని హామీనిచ్చారు.

### సంఘీభావం తెలిపిన గట్టుసింగారం సర్పంచ్, గ్రామస్థులు

కూసుమంచి మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయ అవరణంలో సమ్మె చేస్తున్నపంచాయతీ కార్యదర్శుల దీక్షలకు గట్టుసింగారం గ్రామ పంచాయతీ, గ్రామస్తులు సంపూర్ణంగా మద్దతు తెలిపి దీక్షలో కుర్చున్నారు. సర్పంచ్ నెల్లూరి ఖాదర్ బాబు, ఉపసర్పంచ్ సింహాద్రి, గ్రామస్థులు పాల్గొని సంఘీభావం తెలిపారు. పోరాటం వృధా కాదని, కచ్చితంగా ప్రభుత్వం సమస్యలను పరిష్కరిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా రాష్ట్ర కోఆర్డినేటర్ బెల్లంకొండ శరత్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు దాసరి వెంకన్న, మాజీ సోసైటీ చైర్మన్ దాసోజు వెంకన్న,జుజ్జులరావుపేట ఎంపీటీసీ బానోతు సుజాత సత్యం, సీనియర్ జర్నలిస్ట్ పెంద్ర అంజయ్య, పంచాయతీ కార్యదర్శుల సంఘం అధ్యక్షుడు అంబాల అంజయ్య, ఉపాధ్యక్షుడు టి.కోటయ్య, వి.సృజన, ప్రధాన కార్యదర్శి కె.కిషోర్, కోశాధికారి జి. అనిల్ కుమార్, సంయుక్త కార్యదర్శి ఏ. రంజిత్ కుమార్, రమేష్, నరేష్, తదితరులు హాజరైయ్యారు.

# బిజేపీ, కాంగ్రెస్ జెండాలు రెండు ఎజెండా ఒకటే

### - ఎల్ హెచ్ పి ఎస్ జాతీయ అధ్యక్షుడు దాస్ రామ్ నాయక్, ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్ మురళీ మనోహర్

(ఖమ్మం-విజయం న్యూస్)

ఖమ్మం కేంద్రంలో పరిపాలిస్తున్న బిజెపి ప్రధాన ప్రతిపక్షంగా వ్యవహరిస్తున్న కాంగ్రెస్ పార్టీల జెండాలు రెండు రకాలుగా వారి ఎజెండా మాత్రం ఒకటేనని అదే మనువాదమని లంబాడి హక్కుల పోరాట సమితి (నంగారా బేరి) జాతీయ అధ్యక్షులు దాస్ రామ్ నాయక్ విమర్శించారు. మంగళవారం స్థానిక కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ భవనంలో ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బానోతు బద్రు నాయక్ అధ్యక్షతన జరిగిన సామాజిక తెలంగాణ పొలిటికల్ ఫ్రెండ్ ఉమ్మడి ఖమ్మం జిల్లా సదస్సులో ఆయన పాల్గొని ప్రసంగించారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనకు 1200 మంది బలిదానం జరిగిందని, వారితోపాటు ఎంతోమంది మేధావులు, ప్రజాస్వామ్యవాదులు కోరుకున్న విధంగా సామాజిక తెలంగాణ రాలేదని, కేవలం భౌగోళిక తెలంగాణ మాత్రమే వచ్చిందని తెలిపారు. ఆయా కులాల దామాషా ప్రకారం లభించాల్సిన ప్రాతినిధ్యం కొరవడిందని, దీని సాధనకు సంఘటిత పోరాటం అవసరమన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ ల కామన్ ఎజెండా లక్ష్యసాధనకు ఏప్రిల్ 11వ తేదీన ఎంతో మేదో మధనం అనంతరం సామాజిక తెలంగాణ పొలిటికల్ ఫ్రంట్ (ఎస్ టి పి ఎఫ్) ఆవిర్భవించింది అన్నారు. బిజెపి, కాంగ్రెస్ పార్టీ వలే బీ ఆర్ ఎస్ కూడా మనువాద పార్టీ నేనని విమర్శించారు . వివిధ సంఘాలు వివిధ చిన్న పార్టీల ను కలగలిపి సామాజిక తెలంగాణ పొలిటికల్ ఫ్రంట్ స్థాపన జరిగిందని, మనమంతా సంగ సంఘటితంగా పోరాడితే సామాజిక తెలంగాణ తద్యమన్నారు. ప్రొఫెసర్ మురళి మనోహర్ మాట్లాడుతూ బ్రాహ్మణవాదంతో ప్రతి పార్టీ మనలను విభజిస్తుందని ఆ కారణంగానే బీసీలను ఎస్సీలు , ఎస్సీలను బీసీలు , మైనార్టీలను బీసీలు వ్యతిరేకిస్తున్నారని తెలిపారు. అందుకే కులగణన చేపట్టడం లేదని , దేశంలో 54 శాతంగా ఉన్న బీసీలకు దక్కాల్సిన రాజ్యానికి రాజ్యాధికారం కేవలం మూడుశాతంగా ఉన్న అగ్ర వర్ణాల చేతుల్లో ఎందుకుందో ఆలోచించాలన్నారు. తెలంగాణలో ఇంటింటి సర్వే చేపట్టిన తెలంగాణ ప్రభుత్వం సామాజిక న్యాయం దక్కని వర్గాలకు ఎందుకు సరైన ప్రాతినిధ్యం కల్పించలేదు ?ఆలోచించాలన్నారు. సామాజిక న్యాయం కామన్ ఏ జెండగా సామాజిక తెలంగాణ పొలిటికల్ ఫ్రంట్ ఆవిర్భవించింది




అన్నారు. ఎస్సీలు, ఎస్టీలు, బీసీలు, మైనార్టీలు సంఘటితం కావలసిన అవసరముందన్నారు. ప్రముఖ సామాజిక ఉద్యమ నాయకుడు డాక్టర్ ఎం.ఎఫ్ గోపీనాథ్ మాట్లాడుతూ మనకు నిజమైన శత్రువు బ్రాహ్మణిజమని పేర్కొన్నారు. నిజమైన శత్రువుని గుర్తించకుండా మనం యుద్ధం చేయలేమని తెలిపారు . బ్రాహ్మణిజంతోపాటు కాపిటల్ ఇజంను కూడా శత్రువుగా పరిగణించి , ఐక్య పోరాటాలను ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఓరుగంటి వెంకటేశ్వర్లు, శేఖర్ గౌడ్, పి. విజయ్ కుమార్, చేకూరి చైతన్య, లిక్కీ కృష్ణారావు, రవీందర్ నాయక్, నరేందర్, కనకరాజు, జంగిపల్లి రవి, కొటేష్ నాయక్ ఉపేంద్ర, సంజీవరావు, రాజు, గిరి పాల్గొన్నారు.

# ఈ నెల 28న ఖమ్మం లకారంలో ఎన్టీఆర్ విగ్రహ ఆవిష్కరణ

(మొదటిపేజీ తరువాయి..)

తెలుగు సినీ నటుడు జూనియర్ ఎన్టీఆర్ ఆవిష్కరణ చేయనున్నారు. ఈ సందర్భంగా మంగళవారం మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ సినీ హీరో జూనియర్ ఎన్టీఆర్ ను ఆయన నివాసంలో కలిసి విగ్రహావిష్కరణ ప్రారంభానికి సంబంధించి ఏర్పాట్లు పై వారు చర్చించారు. ఈ నేపథ్యంలో మే 28న శ్రీకృష్ణుని అవతారంలో ఎన్టీఆర్ పర్యాటకులను ఆకర్షించనున్నారు. ఇప్పటికే విగ్రహం తయారు పూర్తయి, విగ్రహ తరలింపుకు రంగం సిద్ధమైంది, మే 28న పండుగ వాతావరణంలో మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ భారీ విగ్రహ ఆవిష్కరణను చేయనున్నారు..బేస్మెంట్తో కలిపి 54 అడుగులు ఎత్తు ఉండే ఈ విగ్రహంలో తల భాగం ఐదు అడుగులు, కాళ్ల భాగం ఐదు అడుగులు ఇంకా మొత్తం శరీర భాగం ఎత్తు మాత్రమే 45 అడుగులుగా ఉండనుంది. ఎటు చూసినా 36 అడుగుల పొడవు వెడల్పులతో వెయ్యి అడుగుల విస్తీర్ణం ఉండే బేస్మెంట్ పైన ఈ విగ్రహాన్ని అమర్చనున్నారు. రూ. 2.3 కోట్ల వ్యయం కానున్న ఈ విగ్రహం ఏర్పాటుకు అవసరమైన అన్ని అనుమతులను పొందడంలో రాష్ట్ర రవాణా మంత్రి పువ్వాడ అజయ్కుమార్ చొరవ చూపారు. అవసరమయ్యే నిధులను మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, తానా సభ్యులతో పాటు పలువురు పారిశ్రామికవేత్తలు, వ్యాపారవేత్తలు, ఎన్నారైలు సహకరిస్తున్నారు. ఎన్టీఆర్ అభిమానులు మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ పై హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నారు



# తడిసిన ధాన్యం కొనుగోలు చేయండి

## రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేసిన రాయల

## చింతలతండాలోని కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన కాంగ్రెస్ నేతలు

**(కూసుమంచి-విజయం న్యూస్)**

ఖమ్మం జిల్లా కూసుమంచి మండలం చింతల్ తండా గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను టీపీసీసీ సభ్యులు రాయల నాగేశ్వరరావు పరిశీలించారు. ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల వద్దకు తీసుకొచ్చి నెల రోజులు గడుస్తున్నా కొనుగోలు జరగడం లేదని రైతులు నాగేశ్వరరావు దృష్టి కి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా రాయల నాగేశ్వరరావు మాట్లాడుతూ రైతు ప్రభుత్వం అని గొప్పగా చెప్పుకునే బీఆర్ఎస్ ప్రభుత్వం ధాన్యం కొనుగోలు చేయకుండా రైతులను ఇబ్బందులు పెడుతుందన్నరు.కొనుగోలు కేంద్రాల్లో ఉన్న వడ్లు వర్షాలకు తడిచి మొక్కలొస్తున్న కేసీఆర్ కు చీమ కుట్టినట్టైన లేదని ఆయన ఆగ్రహం వ్యక్తంచేశారు.నష్టపరిహారం పేరుతో హడావుడి చేసిన ప్రభుత్వం ఇప్పటి వరకు ఒక్క రైతు ఖాతాలో కూడా డబ్బులు జమ చేయలేదని రాయల ఆరోపించారు. కేసీఆర్ ప్రభుత్వం మాటల ప్రభుత్వమే కానీ చేతల ప్రభుత్వం కాదని ఆయన ఆరోపించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఇప్పటికైనా కళు ళ్ళ తెరిచి రైతుల ధాన్యం కొనుగోలు చేయకపోతే పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని రాయల నాగేశ్వరరావు తెలిపారు.

### పీపుల్స్ మార్చ్ పాదయాత్రలో పాల్గొన్న రాయల నాగేశ్వరరావు

తెలంగాణ రాష్ట్ర సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క చేపట్టిన పీపుల్స్ మార్చ్ పాదయాత్ర 47 వరోజు భద్రాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గం సైదాపురం గ్రామంలో కోనసాగుతున్న పాదయాత్రలో పీసీసీ సభ్యులు రాయల నాగేశ్వరరావు హాజరైయ్యారు. పాలేరు నియోజకవర్గం నుంచి 40మంది కార్యకర్తలతో కలిసి పాదయాత్రకు వెళ్లిన రాయల నాగేశ్వరరావు సీఎల్పీ నేత భట్టి విక్రమార్క తో కలిసి అడుగులో అడుగు వేస్తూ పాదయాత్రలో పాల్గొన్నారు.



# ఎంపీ రవిచంద్రను సత్కరించిన నర్సంపేట మున్నూరుకాపులు

**(ఖమ్మం ప్రతినిధి-విజయం న్యూస్)**

రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్రను వరంగల్ జిల్లా నర్సంపేట నియోజకవర్గానికి చెందిన మున్నూరుకాపు ప్రముఖులు మర్యాద పూర్వకంగా కలిశారు.వరంగల్ జెడ్పీ వైస్ ఛైర్మన్ ఆకుల శ్రీనివాస్,సంఘం ప్రముఖులు నాగిశెట్టి ప్రసాద్, దామరశెట్టి ఉత్తరయ్యల నాయకత్వంలో నియోజకవర్గంలోని వివిధ గ్రామాల నుంచి విచ్చేసిన మున్నూరుకాపు నాయకులు ఎంపీ రవిచంద్రను శాలువాతో సత్కరించారు.తమ నియోజకవర్గంలోని ఖానాపురం మండలం బుధరావుపేటలో ఈనెల 8వ తేదీన జరిగే శ్రీ భూ,నీళాసమేత శ్రీవేంకటేశ్వర స్వామి వారి దశమ వార్షిక బ్రహ్మోత్సవాలకు ముఖ్య అతిథిగా హాజరు కావలసిందిగా వారు ఎంపీ రవిచంద్ర, మున్నూరుకాపు సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కొండా దేవయ్యలను ఆహ్వానించారు.ఎంపీ వద్దిరాజును కలిసిన వారిలో సంఘం ప్రముఖులు మినుముల రాజు,గందె చంద్రమౌళి,భండారి రమేష్, నూకాల కృష్ణమూర్తి,కదారి కుమారస్వామి, నల్లగుంట్ల వెంకట రామనర్సయ్య,మాదాసు రవి తదితరులు ఉన్నారు.

# పివైఎల్ తెలంగాణ రాష్ట్ర మహాసభను విజయవంతం చేయండి

## సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కే గోవర్ధన్

(ఖమ్మం ప్రతినిధి-విజయం న్యూస్)

ప్రగతిశీల యువజన సంఘం పివైఎల్ తెలంగాణ రాష్ట్ర రెండవ మహాసభ ఆహ్వాన సంఘ సమావేశం మంగళవారం ఖమ్మం జిల్లా కేంద్రంలో జిల్లా పరిషత్ మీటింగ్ హాల్లో పీవైఎల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏ రాజేందర్ అధ్యక్షతన జరగగా సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కే గోవర్ధన్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర పున నిర్మాణం కోసం యువత తెగించి పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ కోటి ఆశలతో కొట్లాడి సాధించుకున్న తెలంగాణలో ఉద్యోగ ఉపాధి అవకాశాలు లేకపోవడం సిగ్గుచేటు ఎనిమిది సంవత్సరాల కాలంలో 40 లక్షల మంది నిరుద్యోగులు పెరిగారు గడిచిన కాలాన్ని ఊరిస్తూ మాయమాటలు చెప్పి బుజ్జగింపులు తప్ప ఒరిగిందేమీ లేదని ఆయన తీవ్రంగా విమర్శించారు కేసీఆర్ కుటుంబ జీవితాలు మారాయి తప్ప నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల జీవితాలు మారలేదని యువతి యువకులు నిరాశతో ఇబ్బందులు పడుతున్నారురాష్ట్రవ్యాప్తంగా కోచింగ్ సెంటర్లో తమ కుటుంబాలు అప్పుల పాలై వేలకు వేల రూపాయలు వెచ్చించి డొనేషన్లు కడుతున్నారని




మరో పక్క కుట్రపూరితంగా పేపర్ లీకేజీలతో కాలయాపన చేసి రాజ్యం తప్పు లేదని కేటీఆర్ మీడియా ముందు ప్రకటించడం దుర్మార్గపు వ్యవహారం అని ఆయన విమర్శించారు. మరో పక్క కేంద్రంలో బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం డార్విన్ పరిణామ సిద్ధాంతం తొలగించి మనువాద సిద్ధాంతాన్ని పాఠ్యాంశాలలో బోధించే చర్యలు చేపట్టడం అంటే ఎటు వెళ్తుందోఅర్థం చేసుకోవాలని రాష్ట్రంలో ఖాళీగా ఉన్న రెండు లక్షల ఉద్యోగాలు భర్తీ చేయాలని వాటి భర్తీ కోసం ఉపాధి అవకాశాల కోసం ప్రగతిశీల శక్తులు పోరాడి సాధించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. అనంతరం టిపిటిఎఫ్ మాజీ నాయకులు బాబురావు వేణు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శ ఎం శ్రీనివాస్ ముగింపు ఉపన్యాసం ఉత్తేజ పూర్వకంగా ఇచ్చారు కార్యక్రమంలో నాయకులు ఎం గిరి కే సురేష్ హనుమంతరావు శోభారాణి నిర్మల తేజ మోకాళ్ళ రమేష్ తుడుంవీరభద్రం భానుచందర్ ధనసరి కుమారి తదితరులు పాల్గొన్నారు?? అనంతరం ఆహ్వాన సంఘం అధ్యక్షులుగా సిహెచ్ బాబురావు, విద్యా పరిరక్షణ కమిటీ జాతీయ నాయకులు ప్రధాన కార్యదర్శిగా ఏ రాజేందర్, కోశాధికారిగా ఎం గిరి తో పాటు 100 మందితో ఆహ్వాన సంఘం ఏర్పాటు చేయడం జరిగింది.

# విద్యుత్తు యూనియన్ ఆధ్వర్యంలో ఘనంగా మే డే

(ఖమ్మం-విజయంన్యూస్)



తెలంగాణ స్టేట్ యునైటెడ్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో మే డే కార్యక్రమం ఖమ్మంలో జరిగింది ఖమ్మంలో పలు సెంటర్లలో యూనియన్ జండాలను ఆవిష్కరించి మేడే అమరవీరులకి నివారణ అర్పించి మేడే స్ఫూర్తితో సాధించిన హక్కులను కాపాడుకోవాలని విద్యుత్ శాఖలో 8 గంటల పని విధానాన్ని అమలు చేసి కార్మికులకి న్యాయమైన హక్కులు అమలు చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేయడం జరిగింది. విద్యుత్ శాఖలో ఇంకా కిందిస్థాయి కార్మికులైన మీటర్ రీడర్లు ప్రైవేటు విద్యుత్తు బిల్లు కలెక్టర్లు ,స్టోర్, ట్రాన్స్ఫార్మర్స్,అన్ మేన్, కార్మికులను విద్యుత్ ఉద్యోగులుగా గుర్తించాలని విద్యుత్ శాఖలో వేలాది ఖాళీలను భర్తీ చేయాలని వినియోగదారులకు నిరంతరం సేవలందిస్తున్న విద్యుత్ సంస్థలలో కిందిస్థాయి కార్మికుల ఉద్యోగుల మీద పని భారం ఎక్కువైందని కావున ప్రభుత్వం యాజమాన్యం చర్యలు తీసుకొని ఈ యొక్క డిమాండ్లను నెరవేర్చాలని ఈ సందర్భంగా వక్తలు ప్రభుత్వాన్ని యాజమాన్యాన్ని కోరడం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీడీసీఎల్ కార్యదర్శి ఎం ప్రసాద్ ప్రసంగించారు. ఖమ్మం జిల్లా అధ్యక్షులు బి.పుష్ప రాణి, కార్యదర్శి కామినేని నాగేశ్వరరావు, ఖమ్మం డివిజన్ అధ్యక్షులు ఎన్ .సత్యనారాయణ రెడ్డి, కార్యదర్శి యన్. సీతయ్య, ఖమ్మం టౌన్ డివిజన్ అధ్యక్షులు లాలయ్య, వైరా డివిజన్ అధ్యక్షులు గుండేల. గురునాథం, వైరా డివిజన్ కార్యదర్శి బి రాజేష్, జిల్లా ట్రెజరర్ ఏ.కృష్ణమూర్తి, మహిళ ప్రతినిధి, సంధ్య రూరల్ సబ్ డివిజన్ కార్యదర్శి గంటా శ్రీనివాసరావు, జిల్లా సెంటర్ బాధ్యులు సిహెచ్ కమలాకర్, తదితరులు జెండా ఆయా సెంటర్లలో జెండాలను ఆవిష్కరించినారు. సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి పెరుమాళ్ళపల్లి మోహన్ రావు ప్రత్యేక ముఖ్య అతిథిగా పాల్గొని ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక విధానాలకు కార్మిక చట్టాలకు వ్యతిరేకంగా పోరాడి సాధించుకోవాలని ఉద్బోధించినారు ఈ కార్యక్రమంలో బిల్ కలెక్టర్ల సీనియర్ నాయకులు పి.సత్యనారాయణ. కోటేశ్వరరావు ,మీటర్ రీడర్ల జిల్లా నాయకులు రాజా, వీరన్న,వెంకన్న, తదితరులు పాల్గొన్నారు. జెండా ఆవిష్కరణ సెంటర్లు, ఖమ్మం పట్టణ టౌన్ ఇఆర్ఓ, ఏదిలాపురం ,సబ్స్టేషన్, స్టోర్ , ట్రాన్స్కో కార్యాలయము, రోటరీ నగర్ ,కార్యాలయాలు జెండాలు ఆవిష్కరించి ప్రదర్శనగా వెళ్లడం జరిగింది.

# అధికారులకు అప్రమత్తత ఆదేశాలు..

## అదనపు కలెక్టర్ ఇలా త్రిపాటి

**ములుగు/నూగురు వెంకటాపురం/ మే2(విజయం న్యూస్):**

వెంకటాపురం మండలంలోని పలు శాఖల అధికారులకు ప్రజా సమస్యలు పరిష్కరించడంలోనూ, సేవలందించడంలోనూ అప్రమత్తంగా వ్యవహరించాలని జిల్లా అదనపు కలెక్టర్ ఇలా త్రిపాటి ఆదేశించారు. మండలంలో ఆమె మంగళవారం పర్యటించారు. అందులో భాగంగానే మండల కేంద్రంలోని పల్లె దవఖాన విధులను పరిశీలన చేశారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం నుండి ప్రభుత్వం వారంలో ప్రత్యేకించి మహిళల కోసం మంగళవారాన్ని కేటాయించగా, మహిళలకు అందించే చికిత్సలో నిర్లక్ష్యం తగదని వైద్యాధికారి భవ్య శ్రీకి సూచించారు. మహిళా దినోత్సవం నుండి గడిచిన ఎనిమిది వారాలలో చికిత్స పొందిన, మెరుగైన వైద్యం కోసం బదిలీ అయిన వారి యోగక్షేమాలను తెలుసుకున్నారు. రికార్డులను తనిఖీ చేశారు. ఈ మధ్యకాలంలో కుటుంబ నియంత్రణ చేయించుకున్న మహిళతో చరవాణిలో మాట్లాడి చేసిన వైద్యం తీరును పరిశీలించారు. డి ఎం హెచ్ ఓ అలెం అప్పయ్య, జడ్పిటిసి సభ్యురాలు పాయం రమణ, మేజర్ పంచాయతీ సర్పంచ్ చిడెం యామిలి, తహసిల్దార్ అంతి నాగరాజు, ఎంపీడీవో అద్దూరి బాబు, ఎంపీఓ హనుమంతరావు, వైద్య సిబ్బంది, తదితరులు ఉన్నారు.

